'షార్' బెదిరింపు కాల్ యువకుడు అరెస్టు

ప్రజాశక్తి -సూళ్లూరుపేట

శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో అనుమానిత వ్యక్తి ప్రవేశించారంటూ ఆదివారం అర్ధరాత్రి చెన్నై పోలీసులకు ఫోన్ చేసి కలకలం రేపిన వ్యక్తిని సూళ్లూరుపేట పోలీసులు తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాకు చెందిన విజయబాబుగా పోలీసులు గుర్తించారు. విచారణలో అతను మానసిక రోగిగా ఉన్నట్లు సేలం పోలీసులు తెలిపారు. శుక్రవారం సమాచారం ఇచ్చిన విజయ బాబు పై కేసు నమోదు చేశారు.

ఇరాన్‌లో భారతీయులు సురక్షితం

- ఎపిఎన్ఆర్‌టి శాఖ మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇరాన్‌లో భారతీయులు సురక్షితంగా ఉన్నారని ప్రవాసాంధ్రులతాళ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. దీన్ని మరింత పటిష్టం చేయడానికి ప్రకటన విడుదల చేశారు. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య వివాదం చెలరేగినప్పటి నుండి పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని వివరించారు. అక్కడ ఉన్నవారి కోసం భారతీయ ఎంబసీ దాస్తా సహాయక వర్చువల్ చేపడుతున్నామని తెలిపారు. అవసరమైన సమాచారాన్ని ఎపిఎన్ఆర్‌టి సోషల్ మీడియా ద్వారా అందరికీ చేరవేస్తున్నామని పేర్కొన్నారు. అవసరమైన వారు వెంటనే ఎన్ఆర్‌టి వెబ్సైట్లో వారి వివరాలు నమోదు చేసుకోవాలని, దీనిద్వారా యుద్ధ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలిపారు. ఆలాగే హెల్ప్‌లైన్ నెంబరును 24 గంటలూ అందుబాటులో ఉంచామన్నారు.

జగన్ సత్తెనపల్లి పర్యటన దేనికోసం?

- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 18న సత్తెనపల్లి పర్యటన దేనికోసం? అని సొమ్మూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రశ్నించారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు జగన్‌మోహన్‌రెడ్డి కారణమని ఆయన పేర్కొన్నారు. తాడేపల్లి నుంచి అబద్ధాలను ప్రచారం చేయించి పెద్దయెత్తున బెట్టింగులు పెట్టేలా చేశారన్నారు. వైసిపి ఫేక్ ప్రచారాలు నమ్మి బెట్టింగ్ పెట్టిన నాగమల్లేశ్వరరావు ఆ డబ్బులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇది ముమ్మాటికీ జగన్ ప్రేరేపిత హత్యేనని వివరించారాయన.

మా బాధలు చూసి న్యాయం చేయండి

- కేంద్ర సాధికారిక కమిటీ వద్ద కొల్లేరు ప్రజల ఆవేదన
- జిరాయితీ, సొసైటీ భూముల ధ్వంసంతో రోడ్డున పడ్డామని కన్నీరు
- కొల్లేరునుం మూడో కాంటూరుకు కుదించాలి : సిపిఎం, ప్రజా సంఘాలు, గ్రామస్తుల వినతులు



కేంద్ర సాధికారిక కమిటీకి వినతి అందిస్తున్న సిపిఎం బృందం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తమ బాధలను చూసి న్యాయం చేయాలని కొల్లేరు గ్రామస్తులతోపాటు వివిధ ప్రజా సంఘాల నేతలు కేంద్ర సాధికారిక కమిటీని కోరారు. కొల్లేరుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర సాధికారిక కమిటీ మంగళవారం కొల్లేరు ప్రాంతంలో పర్యటించింది. ఈ కమిటీలో చంద్రప్రకాష్ గోయల్, జెఇఆర్.భట్, జి.భాగమతి, సునిల్ బిమాయే ఉన్నారు. విజయవాడ నుండి ఏలూరుకు చేరుకున్న ఈ కమిటీ కొల్లేరు ప్రాంత గ్రామాలైన వ్రీపర్రు, కలుకుర్రు, పెద్దఎడ్లగాడి, కైకలూరు, ఆటపాక, కొల్లేటి కోట గ్రామాల్లో పర్యటించింది. కమిటీ పర్యటన గురించి తెలిసి కొల్లేరులోని ప్రజలంతా పెద్దఎత్తున రోడ్డెక్కి చేరుకున్నారు. కమిటీ సభ్యుల కాళ్లకు దండాలు పెడుతూ తమకు న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. కలుకుర్రు గ్రామం లోపలికి వెళ్లి కొల్లేరు ప్రాంతాన్ని పరిశీలించడంతోపాటు అక్కడ మాస్టర్ పాయింట్ ద్వారా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ జిరాయితీ, సొసైటీ భూములను సైతం ధ్వంసం చేసేశారని, గ్రామాల్లో ఏ ఒక్క అభివృద్ధి పని చేయకుండా అడ్డుకుంటున్నారని కమిటీ సభ్యులకు తెలిపారు. పెద్దఎడ్లగాడ వద్ద వంతెన పైనుంచి కొల్లేరు ప్రాంతాన్ని కమిటీ సభ్యులు పరిశీలించారు. ఆటుపాక పక్షుల కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ కొల్లేరు మ్యూజియాంలోనూ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కైకలూరు మండలం కొల్లేటి కోటలో ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడారు. కొల్లేరు ప్రజల సమస్యలను వివరించారు. జిరాయితీ, సొసైటీ పట్టాభూములు అప్పగించాలని ప్రజాప్రతినిధులను కోరారు. కొల్లేరు లో ఎన్ఆర్జిఐఎస్ పనులను చేసుకునేలా అనుమతి ఇవ్వాలన్నారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తమ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి న్యాయం చేయాలని అన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్దలు, ప్రజాసంఘాల నేతలు మొత్తం 45 వినతులను కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన వినతులన్నిటిని పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ పర్యటనలో పాలకొల్లు అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కొల్లేరు ప్రజలను ఆదుకోవాలి : సిపిఎం

కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు వచ్చిన కేంద్ర సాధికారిక కమిటీకి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, ఎలూరు జిల్లా కార్యదర్శి ఎ.చిన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, టిఎన్‌విడి.ప్రసాద్‌లతో కూడిన బృందం కొల్లేటికోట గ్రామంలో వినతిపత్రం అందించింది. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించడంతోపాటు అక్కడి ప్రజలకు ఉపాధి కల్పించి కొల్లేరు ప్రజలను ఆదుకోవాలని కోరింది. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎఒక్కటీ అమలు కాలేదని అందులో పేర్కొన్నారు. 146 సొసైటీలు పునరుద్ధరించాలని, 14,800 ఎకరాల జిరాయితీ భూమిలో హక్కుదారుకు అప్పగించాలని కోరారు. కొల్లేరుపై ఆసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి, సుప్రీంకోర్టుకు పంపించాలన్నారు. కొల్లేరులో ఉన్న చేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని కోరారు. ఆటుపాళ్ల వేరింపులు, అనిచేతిని అరికట్టాలన్నారు. కొల్లేరు గ్రామాలకు రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో ఆ ప్రాంత ప్రజలకు అదనంగా ఉపాధి కల్పించాలని కోరారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎబిడి ఎబి.వెంకటేశ్వరరావు

కోకోకు అంతర్జాతీయ ధర ఇవ్వాలి

- ఎపి కోకో రైతు సంఘం ఆధ్వర్యాన సదస్సులో నేతలు
- అంతర్జాతీయ మార్కెట్ ధర కోసం ఉద్యమం : ఎబి.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - కాకినాడ బ్యూరో (పశ్చిమగోదావరి జిల్లా)

అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కోకో గింజలకు ధర నిర్ణయించి రైతులకు న్యాయం చేయాలని కోకో రైతు సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెంలో ఎపి కోకో రైతు సంఘం ఆధ్వర్యాన కోకో రైతు సదస్సు మంగళవారం జరిగింది. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోళ్ల వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో రిటైర్డ్ డిఎస్, ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎబి.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో రూ.450 మాత్రమే ధర ఇస్తూ రైతులను మోసగిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.50 సబ్సిడీ ఇవ్వడంతో కిలో కోకో గింజల ధర రూ.500గా నిర్ణయించాలని, ఈ ధర ఏమాత్రమూ గిట్టుబాటు కాదన్నారు. కోకో రైతులను రాష్ట్రప్రభుత్వం సంఘటితం చేసి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసి కోకో గింజలను రైతులే మార్కెటింగ్ చేసుకునేలా తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రాజునాయుడు మాట్లాడుతూ సొమిమాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం ధర కల్పించట్లేదని రైతు నిలబడగలరని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల మోసాలకు వ్యతిరేకంగా కోకో రైతులు పోరాడాలని కోరారు. సదస్సులో ఎపి కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు బొల్లా రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోళ్ల వెంకట సుబ్బారావు, ఉపుల రాజు, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.హరేరాం, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.పుల్లరాజు పాల్గొన్నారు.

మురళి నాయక్ కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి-గోరంట్ల (శ్రీ సత్యసాయి జిల్లా)

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్ కాల్పుల్లో ఐదేవ మరణించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీర జవాను మురళినాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల చెక్కును అందజేసింది. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత మంగళవారం ఉదయం కళ్లితండాకు వెళ్లి మురళినాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం పరివారం చెక్కును అందించారు. దీంతోపాటు గోరంట్లలో ఆరు సెంట్ల ఇంటి స్థలం, ఐదు ఎకరాల వ్యవసాయ పొలానికి సంబంధించిన పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ యుద్ధంలో మురళి నాయక్ మరణించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. కళ్లితండా నుంచి జవాన్ మురళి నాయక్ సమాధి వరకు రూ.16 లక్షలతో సిసి రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. పుట్టపర్తి జిల్లా కేంద్రం, గోరంట్ల మండల కేంద్రంలో మురళి నాయక్ విగ్రహాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

మురళి నాయక్ తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న మంత్రి సవిత

విజన్ కోసం కన్సల్టెంట్లు

- 175 మంది నియామకానికి నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

స్వర్ణాంధ్ర విజన్-2047 కోసం కన్సల్టెంట్ల పేరిట యువ నిపుణులను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఈ నియామకాలు జరుగుతాయి. ఈ నియామకాలు రాష్ట్ర ప్లానింగ్ సొసైటీ ద్వారా నిర్వహిస్తారు. నియమితులైనవారు నాలుగేళ్లపాటు వారి విధులు నిర్వహించాల్సి ఉంటుంది. దీనికోసం రూ.50.40 కోట్లను ఖర్చు చేయనున్నారు. ఒక్కో కన్సల్టెంట్‌కు నెలకు రూ.60 వేల చెల్లించాలని నిర్ణయించారు. విజన్ 2047లో భాగంగా నియోజకవర్గాల విజన్ కార్యాచరణ ప్రణాళికను ఇదేవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక్కో నియోజకవర్గ యానిట్‌కు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన ఒక అధికారి పర్యవేక్షిస్తారు. గ్రామ సచివాలయాల నుంచి ఐదుగురు, ఒక విద్యావేత్త సభ్యులుగా ఉంటారు. అలాగే ఒక్కో కన్సల్టెంట్‌ను కూడా నియమించాలని గతంలోనే నిర్ణయించిన సంగతి తెలిసిందే. అర్థప్రధానంగా శాసనసభ్యుడు వ్యవహరిస్తారు.

యోగాసనాలు కాదు.. ఉద్యోగాలు ఇవ్వండి

- విశాఖలో యువత నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

'యోగాసనాలు కాదు.. ఉద్యోగాలు ఇవ్వండి' అంటూ విశాఖ నగరంలోని బీర్ల జంక్షన్ వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువత యోగాసనాలు వేస్తూ మంగళవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యువన్‌ఎన్.రాజు మాట్లాడుతూ యోగా పేరిట మోదీ దగ్గర మెప్పు కోసం, గిన్నిస్ బుక్ రికార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ యువకుల పట్టించుకోకపోవడం దారుణమన్నారు. యువత నిరుద్యోగంతో బాధపడుతోందని తెలిపారు. ఎన్నికలకు ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విషయాన్ని విస్మరించడం యువతను మోసగించడమేనన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'యోగాధర సరే నిరుద్యోగాంధ్ర సంగతి ఏంటి' అని ప్రశ్నించారు. ప్రశ్నించడమే తన పని అన్న పవన్ కల్యాణ్ యువత ఉద్యోగాల కోసం పట్టించుకోకుండా వదలి అనుబవిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగం వల్ల అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నవవల క్రావజ్, నాయకులు సంతోష్, చిన్నా, సాధు, రాంబాబు పాల్గొన్నారు.

తన కష్టం వృథా అయ్యిందని...

- 'ఎన్ఇఇఎల్ఐటి-2022' ర్యాంకర్ ఆత్మహత్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

ఎన్ఇఇఎల్ఐటి-2022 పరీక్ష నిర్వహణ లోపభూయిష్ఠంగా ఉందని పరీక్షను ప్రభుత్వం రద్దు చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆలిండియా ఐదో ర్యాంకర్ మాధూర్ (26) ముంబైలోనీ హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రస్తుతం అతను ఎన్ఐఐఎల్ ముంబై ప్రాంతంలో ఐటి మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడి తల్లిదండ్రులు వివరాల మేరకు...చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం పుత్తూరుకు చెందిన మాధూర్ 'సేవనర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంజ్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఎన్ఇఇఎల్ఐటి)' పోటీ పరీక్షను 2022లో రాసి, ఆలిండియా ఐదో ర్యాంకు సాధించాడు. పోటీ పరీక్ష అనంతరం ఎటువంటి సమాచారం, పురోగతి లేకపోవడంతో కోర్టును ఆశ్రయించాడు. అయితే పరీక్ష నిర్వహణ లోపభూయిష్ఠంగా ఉందని పరీక్షలను అప్పట్లో ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ఉత్తమ ర్యాంకు సాధించిన మాధూర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. న్యాయ పోరాటం చేశాడు. తన కష్టం, తాను సాధించిన ర్యాంకు వృథా అయ్యిందని మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో ముంబైలోని పీజీ హాస్టల్ గదిలో సూసైడ్‌నోట్ రాసి, ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

మోడీ హయాంలో విదేశాంగ విధానం అమెరికాకు తాకట్టు

- ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విదేశాంగ విధానాలను అమెరికాకు తాకట్టు పెట్టారని, బక్కరాజు సమితిలో జఱాయిలో-పాలస్తీనా యుద్ధం విరమణ తీర్మానానికి ఓటు వేయకుండా గైర్హాజరు కావడమే ఇందుకు నిదర్శనమని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో మంగళవారం ఎన్ఎఫ్ఎల్ రాష్ట్ర అధ్యక్షులు పి రామ్మోహన్ అధ్యక్షతన 'యుద్ధం వద్దు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఎన్ఎఫ్ఎల్ 18వ అఖిల భారత మహాసభలు కేరళలోని కోజికోడ్‌లో జరగనున్న నేపథ్యంలో యుద్ధం నశించాలని, ప్రపంచ శాంతి నెలకొల్పాలని విద్యార్థుల్లో అవగాహన కలిగించేందుకు నిర్వహించిన సెమినార్‌లో లక్ష్మణరావు మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా అమెరికా ఆధిపత్యాన్ని పెంచుకోవాలని చూస్తోందని, యుద్ధం ఎక్కడ జరిగినా ఆయుధాలు అమ్మకాల ద్వారా అమెరికా తన మార్కెటింగ్‌ను విస్తృత పరుచుకోవడం చేస్తోందన్నారు. పాలస్తీనా ప్రజలు తమ సొంత భూమిపై స్వతంత్రంగా, గౌరవంతో జీవించే హక్కును కోరుకుంటున్నారన్నారు. అంతర్జాతీయ సమాజంలో చాలా మంది పాలస్తీనా సమస్యను విస్మరించినా, రాజకీయ లాభాల కోసం ఉప్పగా చిత్రికరించిన పాలస్తీనా ప్రజల పోరాటంలో సత్యం కనిపిస్తోందన్నారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా అసన్నీ మానవీయ సంక్షోభాలేనన్నారు. ఇజ్రాయిల్ దాడులతో పాలస్తీనాలో ఇప్పటికే 55 వేలమందికి పైగా మరణించారనారు. యుద్ధ వాతావరణంతో పాలస్తీనాలో ప్రజలు ఆకలి, దప్పికలు, వైద్యం అందక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపేందుకు ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు.

ఎన్ఎఫ్ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వి కృష్ణయ్య మాట్లాడుతూ.. యుద్ధం వద్దు-శాంతి ముద్దు అని ఇన్నారు. ఆసమానతలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా తెరవెనుక అమెరికా ఉంటోందన్నారు.

ఎన్ఎఫ్ఎల్ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. యుద్ధం ఎక్కడ జరిగినా అది తీవ్రమైన ప్రాణనష్టం, ఆస్తినష్టం కలిగిస్తుందన్నారు. పాలస్తీనా సంఘీభావం అనేది శాంతి, సమానత్వం, మానవత్వం కోసమేనన్నారు. స్నేహాయుత పాలస్తీనా కోసం ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలుపాలన్నారు. ఈ సెమినార్‌లో ఎన్ఎఫ్ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సంపత శ్రీనివాస్, ఎన్ఎఫ్ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎం కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సమరం, అమ్మాల్ల నవిత, సాయి, గణేష్, విద్యార్థి నాయకులు ప్రణీత, షణ్ముక్, కుమార్, మాధవ్ పాల్గొన్నారు.

ఎం సాయిబాబాకు నివాళి

ఎన్ఎఫ్ఎల్ విజయవాడ నగర అధ్యక్షులుగా పనిచేస్తూ పేదల గుడిసెల కోసం ప్రాణత్యాగం చేసిన ఎం సాయిబాబకు సెమినార్ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా సాయిబాబ తమ్ముడు మురళికి ఎన్ఎఫ్ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శులు వి కృష్ణయ్య, సంపత శ్రీనివాస్ ఎన్ఎఫ్ఎల్ లక్ష్యంతో కూడిన మెమొంటోను బహూకరించారు.

తిరుపతి విమానాశ్రయానికి శ్రీవారి పేరు

- కేంద్రానికి టిటిడి చైర్మన్ ప్రతిపాదన

ప్రజాశక్తి - తిరుపతి

తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి శ్రీ వెంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా పేరు పెట్టాలని ధర్మకర్తల మండలి ప్రతిపాదించిందని, పేరు మార్పును కేంద్ర విమానయాన శాఖకు ప్రతిపాదన పంపించాలని నిర్ణయించామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. ఆధ్యాత్మిక కోళ్ల తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయాలను మీడియాకు చైర్మన్ వివరించారు. తిరుపతిలో సిఎన్ఆర్ పెద్ద లాజిస్టిక్స్ ఏర్పాటు చేయనున్నామని, లాజిస్ట్ నిర్మాణానికి స్థలాన్ని లీజు పద్ధతిలో కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సిఎన్ఆర్ లాజిస్ట్ ద్వారా నెయ్యి, నీరు, పప్పు ధాన్యాల నాణ్యత పరీక్షించి చూస్తారు. బెంగళూరులో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ కోరారని, స్థలం కేటాయించగానే ఆలయం నిర్మించేయగల నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టిటిడికి వచ్చిన వడ్డీతో ఐదువ్రాలు అందజేస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారని, ఉచిత ఎల్రక్రికల్ బస్సుల చల్ల తిరుమలలో యాత్రికులకు ఉచిత రవాణా సౌకర్యం పెరగడంతో పాటు, శ్రీవారి మెట్లు, ఇతర ప్రాంతాల్లో ప్రయివేట్ వాహనదారులు నిలువు దోపిడీనుంచి యాత్రికులకు విముక్తి లభిస్తుందన్నారు. సమరసత్తా ఫౌండేషన్ సహకారంతో ఆధ్యక శిక్షణా కార్యక్రమాలు నిరర్థకాలుగా నిర్ణయించామన్నారు. టిటిడికి చెందిన ఏడు పాఠశాలల్లో దాదాపు 1600 మంది విద్యార్థులకు మానసికే విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇస్తామని తెలిపారు. తెలుగు సాంస్కృతిక వైభవంపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. సమావేశంలో బోర్డు సభ్యులు మనకాల లక్ష్మి, ఎక్స్‌ఒఫీషియో సభ్యులు దివాకరెడ్డి పాల్గొన్నారు.

ACHARYAN.G. RANGA AGRICULTURAL UNIVERSITY
Administrative Office, Lam, Guntur-522034. A.P.

e-Procurement Regular and Short Tender Notice

Tenders are invited from the eligible contractors, for Tender Notice No.04-05, dated **16.06.2025** Civil work-1No, Electrical wrok-1 No, through e-procurement. Details can be had from www.angrau.ac.in or from O/o the Estate Officer at the above address. Schedules can be downloaded through http://www.apeprocurement.gov.in for the work 04 (Civil Work) is short tender with 3 days Notice, downloading starts from **18.06.2025** @ 4.00PM onwards & ends on **21.06.2025** upto 4.30PM. For the work 05 (electrical work) is regular tender Notice -14 days and downloading starts from **18.06.2025** @ 4.00PM onwards & ends on **02.07.2025** uto 4.30PM. For details contact: TPA to Estate Officer: 9494065269.

DIPRNo.4199PP/CL/ADVT/1/1/2021-22 Sd/-ESTATE OFFICER

డిసిబి బ్యాంక్ లిమిటెడ్,
జీస్క్వేర్ మెజెస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034

డిసిబి బ్యాంక్

డిమాండ్ నోటీసు
SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు(s), సహ-రుణగ్రహీతలు(s) మీ స్థిరాస్తులను (సెక్యూరిటీలు) తనఖా పెట్టి డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి లోన్/సౌకర్యం(లు)సే కుంటారు. మీ చేతిలోని ఫలితంగా మీ రుణాలు చెల్లించడంలో విఫలమైనందున, దీనిని బ్యాంక్ లిమిటెడ్ బకాయి రకమే కోసం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 (చట్టం) సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేసింది. సెక్యూరిటీ ఇంట్రస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) మరియు రూల్ 8(1) ప్రకారం అందులోని సమయం ఆధ్వర్యం ప్రకటించండమన్నాయి మరియు మీరు సెక్యూరిటీ రూల్స్‌లో పేర్కొనబడింది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, తనఖా పెట్టిన ఆస్తులు, జారీచేసిన బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దిగువ జైలుకు చేసిన మెత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి:

క్ర సం	రుణగ్రహీతలు(s) సహ-రుణగ్రహీతలు(s)మరియు వారి పేరు & చిరునామా, రుణ భాషా నెం., రుణ మొత్తం	సెక్యూరిటీ ఆస్తి వివరాలు	1) డిమాండ్ నోటీసు తేదీ 2)బకాయిపడిన బకాయిలు 3) ఎగవేత తేదీ
1	1) మెసర్స్ గుడ్లింగ్ మల్టిఫ్యూయల్ సొలుషన్ రాడ్, బిగ్ ప్రాప్రైటర్ ద్వారా శ్రీ గుడ్లింగ్ మల్టిఫ్యూయల్ సొలుషన్ రాడ్,, 2) శ్రీ గుడ్లింగ్ మల్టిఫ్యూయల్ సొలుషన్ రాడ్, 3) శ్రీమతి గుడ్లింగ్ జానకమ్మ, 4) శ్రీ గుడ్లింగ్ సత్య సుప్రజ ప్రసాద్ అందరి చిరునామా : 1-157/2, 4వ వీధి, తతవరపాలెం, అమలాపురం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533201 రుణ భాషా నెంబర్: 24556100000286 / 24556200000240 / 24556100000338 / 24556200000365/24556100000356 మంజూరుచేసిన రుణ మొత్తం: రూ.1,68,65,000/-	**ఆస్తి- 1:** తతవరపాలెం గ్రామం, తతవరపాలెం గ్రామ పంచాయితీ, అమలాపురం ఎన్ఆర్‌సి, తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ఆర్‌ఓ నెం.46/తోలో మరి 2.76 సెంట్ల పూర్తి విస్తీర్ణంలో ఎక్ 1.66 సెంట్లలో శాశ్వత మన్నతో స్థిరమయిన 164.37 చ.గజం కలిగివున్న వ్రీమెంట్ నెం. 68, పాత వ్రీ.మెం.1 వార్డు 42 బ్లాక్, శ్రీ క్రిష్ణమోహన్ వ్రీట్‌లోని భూమిని దాన్ని తీసుకొని ఫ్లోరింగ్ రీస్లేబ్ మరియుతో బిల్డింగ్ కలిగిన ఆస్తి మెత్తం భాగం. సరిహద్దులు తూర్పు: రోడ్డు వారా (శ్రీనివాసరావు లేన్ 50.7", దక